




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 124, పేజీలు - 08

మంగళవారం, సెప్టెంబర్ 3, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## మీ కష్టాలను గట్టెక్కించే బాధ్యత మాదే

- మంత్రులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో రేవంత్ పర్యటన
- సీఎం ముందే ఏడ్చేసిన బాధితులు
- ఆస్తి, ప్రాణ నష్టానికి ఆర్థిక సాయం ప్రకటన
- ఇళ్లు కోల్పోయిన వారికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లు నిర్మాణం





**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భారీ వర్షాలు కురవడంతో ముఖ్యంగా ఖమ్మం జిల్లా బాగా ప్రభావితం అయిన సంగతి తెలిసిందే. ఇక్కడ వరద ప్రభావిత ప్రాంతాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. సోమవారం రోడ్డు మార్గం ద్వారా రేవంత్ రెడ్డి కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావానికి దెబ్బతిన్న వరి పంటలను, పొలాలను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా నేతలు ఉన్నారు. "వరద బాధితులను నేరుగా కలిసి ప్రభుత్వం తమకు అండగా ఉందన్న భరోసా కల్పించే ప్రయత్నం చేశాను. ఖమ్మం ఎఫ్ సిఐ రోడ్డు లో మున్నేరు వరద ప్రభావిత కాలనీలో బాధితులతో ముఖాముఖి మాట్లాడారు. తక్షణ సాయంగా కుటుంబానికి రూ.10 వేలు అందజేయాలని నిర్ణయించాం. ఆదుకుంటాం అండగా ఉంటాం" అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఖమ్మం వెళ్లే మార్గమధ్యంలో తెగిన పాలేరు లెఫ్ట్ కెనాల్ ను, దెబ్బ తిన్న పంట

6లో..

## బుల్‌డోజర్ యాక్షన్‌పై సుప్రీంకోర్టు సీరియస్

-నిందితులైతే ఇళ్లు కూల్చేస్తారా అని అసహనం

- నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితుల ఇళ్లు కూల్చివేత
- ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్లు
- బుల్డోజర్ల జస్టిస్‌ను ఆపాలని కోరిన పలువురు బాధితులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బుల్‌డోజర్ జస్టిస్‌పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. నిందితుడు అయినంత మాత్రాన ఇల్లు కూల్చివేయాలా అని కేంద్రాన్ని ప్రశ్నించింది. బుల్‌డోజర్ న్యాయాన్ని నిలదీస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. పిటిషనర్ తరపున సీనియర్ అడ్వకేట్ దుశ్యంత్ దావే వాదించారు. దేశవ్యాప్తంగా ఈ బుల్‌డోజర్ న్యాయాన్ని అమలు చేయాలని చూస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ న్యాయాన్ని తప్పుబట్టింది. నేరం చేసినంత మాత్రాన ఆ వ్యక్తి ఆస్తుల్ని ధ్వంసం చేయడం సరికాదని తేల్చి చెప్పింది. ఆ ఇంటి నిర్మాణం అక్రమం అని తేలినప్పుడే ధ్వంసం చేయాలని స్పష్టం చేసింది. దీనిపై కచ్చితంగా కొన్ని మార్గదర్శకాలు జారీ చేస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్రమ నిర్మాణాలు అని తేలినప్పుడు ముందు నోటీసులు ఇవ్వాలని, వాళ్లు స్పందించని పరిస్థితుల్లో చట్టానికి లోబడి ధ్వంసం చేయాలని తేల్చి చెప్పింది. పిటిషనర్ల తరపున అడ్వకేట్ దుశ్యంత్ దావే, సీయూ సింగ్ కోర్టులో తమ వాదనలు వినిపించారు. ఢిల్లీలోని జహంగీర్‌పురిలో చేపట్టిన కూల్చివేతల గురించి ప్రస్తావించారు. 50,60 ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లనూ కూల్చివేస్తున్నారని చెప్పారు. కొన్ని కేసులనూ ఈ సందర్భంగా ఉటంకించారు. ఇటీవల రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఓ ఘటన జరిగింది. ఓ విద్యార్థి తోటి విద్యార్థిని కత్తితో పొడిచాడు. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

6లో..

## 11 జిల్లాల ప్రజలు జాగ్రత్త

-వాతావరణశాఖ లేటెస్ట్ అప్డేట్

- ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ టెలీ కాన్ఫరెన్స్

- అధికారులకు శాంతి కుమారి కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. మూడు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలు కురియగా వరుణుడు కాస్త శాంతించినట్టు కనిపిస్తోంది. అయితే నేడు (సెప్టెంబర్ 03న, మంగళవారం) తెలంగాణలోని దాదాపు 11 జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న హెచ్చరికలతో ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురంభీం ఆసిఫాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎస్ శాంతి కుమారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పోలీస్, తదితర శాఖలతో సమన్వయం చేసుకుని పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా.. విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలని సీఎస్ శాంతి కుమారి ప్రకటించారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్ జిల్లాకు 31 సభ్యులు, నాలుగు బొట్లు ఉన్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని

6లో..

## వరద ప్రాంతాల్లో డ్రోన్లతో ఆహారం సరఫరా

- రంగంలోకి నేవీ హెలికాప్టర్లు
- అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం





**విజయవాడ (ప్రశ్న న్యూస్)** విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. బాధితులకు సమీపంలోని కల్యాణ మండపాలు, స్కూళ్లల్లో పునరావాసం కల్పించారు. వారికి 3 పూటలా ఆహారం అందిస్తున్నారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. బోట్ల సాయంతో చిన్నారులు, వృద్ధులు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో తమకు కనీసం ఆహారం అందడం లేదని కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోట్లు సైతం వెళ్లలేని మారుమూల

6లో..

## సాయం చేయకుండా మా మీద బురద చల్లడమేంటి.?

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేటీఆర్, హరీష్ కౌంటర్
- వాతావరణ శాఖ ఎప్పుడో చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలని ఆరోపణ
- తమను తప్పుబట్టటం రేవంత్‌కు అలవాటైందని ఎద్దేవా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఎడతెరపిలేకుండా మూడు రోజుల పాటు కురిసిన కుండపోత వర్షాలతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రాజకీయాలు కూడా

6లో..

## ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు

- విజయవాడ సింగ్ నగర్ లో పర్యటించిన జగన్
- వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెల్లడి
- ప్రభుత్వం నుంచి పైసా సాయం అందలేదని విమర్శలు
- వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ



**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఇడుపులపాయలో వైఎస్సార్ కు నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ అధ్యక్షుడు జగన్ విజయవాడ వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ వరద నష్టం వెనుక చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని, వాయుగుండం కారణంగా భారీ వర్షాలు పడతాయని ఈ నెల 28నే

6లో..

## హైదరాబాద్ విజయవాడ మధ్య రాకపోకలు పునరుద్ధరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారీ వర్షాలు, వరదల కారణంగా తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తాజాగా రాకపోకలను పునరుద్ధరించారు. హైదరాబాద్ - విజయవాడ హైవేలో (ఎన్‌హెచ్-65) నందిగామ ఐతవరం సమీపంలో రోడ్డుపైకి భారీగా వరద చేరడంతో రాకపోకలు ఆపేశారు. ఇప్పుడు వరద తగ్గటంతో వాహనాలను అనుమతిస్తున్నారు. కానీ, హైవేపై బురద పేరుకుపోయింది. అందుకని వాహనాలను నెమ్మదిగా వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. దాదాపు 30 గంటల తర్వాత వాహనాలను అధికారులు అనుమతిస్తున్నారు. ఐతవరం వద్ద రోడ్డు మీదుగా మున్నేరు నది వరద ప్రవాహం తగ్గడంతోనే.. ఒక్కొకటిగా వాహనాలను నెమ్మదిగా అధికారులు అనుమతిస్తున్నారు. ఐతవరంలో నిలిచిన

6లో..

## ఉత్తరాది రాష్ట్రాలతో తెగిన కనెక్టివిటీ

- రైళ్లన్నీ రద్దు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల ప్రభావం రైళ్ల రాకపోకలపై తీవ్రంగా పడింది. పలు చోట్ల రైలు పట్టాలు కొట్టుకుపోయాయి. కొన్నిచోట్ల పట్టాలపై వరదనీరు ప్రవహిస్తోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని

6లో..

## మున్నేరు వాగు వరదతో వేల కోట్ల నష్టం జరిగింది

- 85 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ స్థాయిలో నమోదైన నీటిమట్టం
- హెలికాప్టర్ తెప్పించే ప్రయత్నం చేస్తే వాతావరణం అనుకూలించలేదన్న మంత్రి
- వరదల్లో చిక్కుకున్న వారందరినీ రక్షిస్తామని వెల్లడి



6లో..

## రేవంత్‌కు సుప్రీం నోటీసులు

- కవితకు బెయిల్ రావడంపై కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులు
- బెయిల్ వచ్చిందా? ఇచ్చారా? అంటూ పోస్టులు
- ఈ పోస్టులపై వివరణ ఇవ్వాలంటూ రేవంత్‌కు నోటీసులు



**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఊహించని షాక్ తగిలింది. తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ కెసిఆర్ తనయ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కవిత బెయిల్ మీద చేసిన వ్యాఖ్యలపైన అత్యున్నత ధర్మాసనం మరోమారు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో 2015

6లో..

# మీరిచ్చే 10 వేలు ఏం చేసుకోవాలి సార్

**- సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన ఖమ్మం మహిళ**
**- తక్షణ సాయంగా ప్రకటించే 10 వేలు దేనికంటూ నిలదీత**
**- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మహిళ వీడియో**





ఖమ్మం (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు పలు జిల్లాలు ఆగమయ్యాయి. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వరదలు సంభవించాయి. ఖమ్మం జిల్లా రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప వద్ద సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి వరద బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ క్రమంలోనే మాట్లాడుతూ వరద బాధితులను తక్షణ సాయం కింద రూ.10 వేల రూపాయలు ప్రకటించారు. "మున్నేరు వరద మీ కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ కోసం రూ.650 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం. వరద వల్ల వందలాది కుటుంబాలు సర్వం కోల్పోయారు. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేయాలని అధికారులను ఆదేశిస్తున్నా. నష్టపోయిన ప్రతి కుటుంబానికి తక్షణ సాయం కింద పదివేలు అందజేస్తాం. నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందజేస్తాం. భాదితులు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం ఆదుకుంటుంది." అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం చేస్తుండగా అక్కడే ఉన్న ఓ వరదభాదిత మహిళ ముఖ్యమంత్రిని నిలదీసింది. "మీరిచ్చే పది వేలు ఏం చేసుకోవాలి సర్, ఆ పది వేలు దేనికి సార్, దేనికో చెప్పండి సార్" అంటూ తీవ్ర ఆగ్రహం ఊగిపోతూ సీఎం రేవంత్ రెడ్డిని ఓ మహిళ నిలదీసింది. అసలు ఆ పదివేలు దేనికో అడగరా అంటూ చప్పట్లు కొట్టే తోటివారిని కూడా ఆ మహిళ నిలదీయటం గమనార్హం. ఉన్నది మొత్తం కొట్టుకుపోయాక ఆ పది వేలతో నెత్తికొట్టుకోవాలా ఏం చేసుకోవాలని ఆ మహిళ తన ఆక్రోషాన్ని వెల్లగక్కింది. ఈ క్రమంలోనే అక్కడే ఉన్న మిగతా వాళ్లు ఆమెను నిలువరించే ప్రయత్నం చేసినా పట్టించుకోకుండా ఆ మహిళ మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి వినిపించేలా పది వేలు దేనికి సార్ అంటూ ప్రశ్నిస్తూనే ఉంది. అప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో తీసిన వ్యక్తి ఈ మహిళ ప్రశ్నించటం మొదలుపెట్టటంతోనే ఆ మహిళను వీడియో తీశాడు. దీంతో ఆ వీడియో కాస్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఆ మహిళ ప్రశ్నించటం మొదలుపెట్టిన తర్వాత అక్కడే ఉన్న మిగతా వాళ్లు కూడా తమ స్వరాన్ని లెవనెత్తారు. సమూహం నుంచి వస్తున్న ప్రశ్నలు, అరుపులను గమనించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తన ప్రసంగాన్ని ముగించుకుని అక్కడి నుంచి వెళ్లినట్టు తెలుస్తోంది.

## గత ప్రభుత్వం చేసిన పాపమే వరదల రూపంలో బస్తీలు, కాలనీలు అర్ధమొంపు సమస్య తలెత్తుతుంది

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్**



కూకట్ పల్లి( ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ప్రధానంగా నియోజవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫ్దర్ నగర్ లో రమేష్ స్థానిక నాయకులతో కలిసి బస్తీలో బాధితులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆపన్నులకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి అల్లాపూర్ డివిజన్ లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయని, దీంతో స్థానికులు తాగునీటికీ, ఆహారానికి తీవ్రఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో రమేష్ స్వయంగా తయారు చేయించిన ఆహార పదార్థాలను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, బిల్డర్లు కలిసి ఈ ప్రాంతంలో గతంలో చేసిన పాపానికి ఇప్పుడు పేద ప్రజలు ఫలితం అనుభవిస్తున్నారని అయిన తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంతంలో నాలాను మళ్లించి ప్లాట్లు చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుని ఇప్పుడు ఇళ్ళు మునిగిపోయిన సమయంలో వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో వీళ్ళు వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇల్లు కూలుస్తుందని లేనిపోని ఆరోపణలు చేస్తూ ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నది ప్రజా ప్రభుత్వమని పేద ప్రజల నివాస గృహాలను ఎప్పటికీ కూల్చదని వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షపాతిగా ఉంటుందన్నారు. స్థానిక వరద పరిస్థితిపై రమేష్ జోనల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పరిస్థితిని సమీక్షించి అవసరమైన సహాయ సహకారాలను అందించాలని సూచించారు. మళ్లించిన నాలను తిరిగి యధా ప్రకారం కొనసాగిస్తే ఇలాంటి పరిస్థితి తలెత్తదని దీనిపై అధికారులతో చర్చించి పరిస్థితిని చక్కదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, దినేష్ కుమార్, మైకేల్, మొయినుద్దీన్, నయీమ్, అరుణ్, అస్లాం, తదితరులు నాయకులు పాల్గొన్నారు

# బీ అలర్ట్, 48 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశం

**- మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలోని అన్ని జిల్లాలో భారీ వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాణ ఆస్తి నష్టం కాకుండా అధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు,మాజీ ఎమ్మెల్యే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లతో కలిసి సంగారెడ్డి మండలంలోని మంజీరా బ్యారేజ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడారు. వర్షాల కారణంగా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.

**- శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండొద్దు**

జిల్లాలోని ఆందోల్ , న్యాల్కల్ , బొల్లారం తదితర మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయినందున ఆయా ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలోని మంజీరా బ్యారేజ్ పూర్తి నీటి సామర్థ్యం ఒకటిన్నర టీఎంసీలు కాగా బ్యారేజ్ పూర్తిగా నిండడంతో ఒక గేటు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులోకి ఇన్ఫ్లో 2300 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 3100 క్యూసెక్కులు నీటిని కిందికి వదులుతున్నట్లు మంత్రి తెలిపారు. దీంతో మంజీరా తీరా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.

**- కంట్రోల్ రూం ఏర్పాటు**



వర్షాలలో సహాయక చర్యలు చేపట్టడానికి జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించి ప్రత్యేకంగా సంగారెడ్డిలోని ఎస్ఈ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చెరువులు కుంటలు వాగులలో భారీగా వరద నీరు వస్తున్నడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమై అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**- వాగుల వంక వెళ్లొద్దు**

చెరువులో వాగులు వంకల వైపు ప్రజల వెళ్లకుండా చూడాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రోడ్లపై వాగులు ప్రవహిస్తున్న చోట్ల అవసరమైతే బారికేడ్ లు ఏర్పాటు చేసి ప్రజలు , వాహనాలు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 48 గంటల్లో కూడా భారీ వర్షాలు జిల్లాలో పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని జిల్లాలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నీట మునిగిన పంట పొలాలకు, వర్షాల వల్ల కూలిన ఇండ్లకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

## అమృత హాస్పిటల్ పై చర్యలు తీసుకోండి

**ఎస్పీ కి ఫిర్యాదు చేసిన మంద వెంకటేశ్వర్లు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) డాక్టర్ల నిర్లక్ష్య వైద్యం కారణంగానే తన కుమారుడు మంద రాకేష్ మృతి చెందాడని, దానికి కారణమైన డాక్టర్ ఇరుకు బాబురావుపై చట్ట ప్రకారం హత్య, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మృతుడు మంద రాకేష్ తండ్రి మంద వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీని కోరారు. గత ఏడాది 7 సెప్టెంబర్ 2023 జ్వరంతో కొత్తగూడెంలోని శ్రీఅమృత క్రిటికల్ కేర్ హాస్పటల్ కి వెళ్లామని, ఆస్పత్రిలో పరీక్ష చేసిన వైద్యులు డెంగ్యూ జ్వరంగా నిర్ధారించి వైద్యం చేశారన్నారు. డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ, డాక్టర్ సీతారాం ప్రసాద్ ఆసుపత్రి వైద్యం చేస్తారని, 24 గంటలు సేవలందిస్తామని తనని నమ్మించి డాక్టర్ బాబురావు ఒక్కరు మాత్రమే వైద్యం చేసి తన కుమారుడికి జ్వరం తగ్గిస్తామని, మూడు రోజుల పాటు నిర్లక్ష్యంగా వైద్యం అందించాడని, సరైన వైద్యం అందక రాకేష్ 10 సెప్టెంబర్ 2023 తేదీన మృతి చెందాడని, డాక్టర్ నిర్లక్ష్య వైద్యం కారణంగానే కుమారుడు రాకేష్ చనిపోయాడని దీనిపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఎస్పీ రోహిత్ రాజ్ కు తెలిపారు. డాక్టర్ నిర్లక్ష్య వైద్యంపై కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీని మీద కలెక్టర్ ఒక ఎంక్వైరీ కమిటీ వేసి రిపోర్ట్ ఇచ్చారని ఆ నివేదిక ప్రకారం తన కుమారుడి చావుకు కారణమైన డాక్టర్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ఎస్పీ ని కోరారు. ఆయన వెంట కోట శివ శంకర్, కుసపాటి శ్రీనివాస్,, మంద హనుమంతు మద్దెల చెరువు సూరి తదితరులు ఉన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**-కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఎంతగానో అభివృద్ధి చేశారని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు పొందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వైఎస్సార్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్ స్టాప్ లో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి లతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ పలువురు రాజకీయ ప్రముఖులు పార్టీలకతీతంగా హాజరై దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ



పథకాల పనితీరు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, సిద్ధాంతం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన పరిపాలనలో ఎన్నో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని గుర్తు చేశారు వైఎస్ఆర్ ఆశించిన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ యువత దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగితే వారి భవిష్యత్తులో ఉత్తమ నాయకులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి సంజీవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,బి మరియు ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, బి రమాదేవి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, కార్పొరేటర్ గంధం రాజు, మేకల మైకేల్, రవికుమార్, ఫణీంద్ర, శివ చౌదరి, మొజ్ భాయ్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, మారుతి, జోజమ్మ, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సంధ్యారాణి,వనజ, పద్మజ, లక్ష్మి, రేణుక, మమత, లుంగీ రాజు, రాజు ముదిరాజ్, శేషగిరిరావు, కుమ్మ బాబురావు, వైఎస్ఆర్ అభిమానులు మరియు కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు, యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మరి ఇతర అనుబంధ సంస్థలు, భారీ ఎత్తున పాల్గొని వైఎస్ఆర్ కు నివాళులర్పించినారు...

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లు



కూకట్ పల్లిబీ ( ప్రశ్న న్యూస్) కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దవఖానలు ఏర్పాటు చేయడం ద్వారా పేద ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకొనే వారిని అలాంటి బస్తి దావకాలను పట్టించుకునే నాధుడు లేడని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి, బాలానగర్, బాలాజీ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీ దవఖానాలలో స్థానిక కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దవఖానలో ఉన్న రోగులతో కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాసుపత్రిలో ప్రతి నెలకి 80 నుండి 90 గర్భిణీ స్త్రీలకు డెలివరీలు జరిగేవని అలాంటిది గత ఎనిమిది నెలలుగా ప్రతి బస్తీ దవఖానలో 20 నుండి 30 మందికి మాత్రమే డెలివరీలు జరగడం బాధాకరమన్నారు. సరైన సమయంలో వైద్యులు ఆసుపత్రికి రాక హాస్పిటల్లో సరైన సిబ్బంది లేక ఒకవైపు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బందికి విష జ్వరాలు వచ్చే సమయంలో సెలవులు పెట్టుకోవద్దని కోరారు. ప్రభుత్వ దవకానలో కావలసిన సదుపాయాలకు తన వంతుగా సహాయం చేస్తానని కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు

# అట్టహాసంగా అభిమానుల మధ్య
# ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## - జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్





కూకట్ పల్లి ( ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గంలోని డివిజన్ లలో జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ లు చీరల, దుప్పట్ల పంపిణీ , రక్తదానం, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎన్నో వడుదుడుగులు పడుతూ సొంత పార్టీని నడిపించి ప్రజా సేవలు చేసి ప్రజలకు చేరువై ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా మొట్టమొదటిగా పుట్టినరోజు చేసుకుంటున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసైనికులు, వీరమహిళలు తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు, పలు డివిజన్ ప్రెసిడెంట్లు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం అమలు పరచాలి

## - పర్వత సతీష్ కుమార్ పటేల్




**కూకట్ పల్లి( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర కుల జనగన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు జగద్గిరిగుట్ట బస్టాప్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సోమవారం పర్వత సతీష్ కుమార్ పటేల్ ఆద్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని చేపట్టిన సమగ్ర కుల జనగన జరిపి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేయించుకుని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చినప్పటికీ బీసీలకు అన్యాయం చేస్తువస్తుందని పేర్కొన్నారు. బీసీలు ఓటు వేసినందుకు బీసీలు బాహ్వేకంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ ముదిరాజ్, రాంబాబు కాపు, కుమార్ యాదవ్, చారి సాయిబాబు వంజరి, బిక్షపతి ముదిరాజ్, నారాయణ నాయి, బొమ్మ శ్రీనివాస్, బాల్ రాజు, వెంకటేష్ నెత తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ప్రహరీ గోడ నిర్మాణం

## భామన్ చెరువు కబ్జాలు పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ భీమ్





పటాన్‌చెరు (ప్రశ్నన్యూస్) జిన్నారం మండలం మాదారం గ్రామంలోని భామన్ చెరువు ఎఫ్టీఎల్,బఫర్ జోన్ల పరిధిలో ప్రహరీ గోడ నిర్మాణం చేశారంటూ వెల్లువెత్తిన ఫిర్యాదుల మేరకు ఇరిగేషన్ ఈఈ భీమ్,డిఈ రామస్వామి,ఏఈ దిలీప్ లతో కలిసి భామన్ చెరువును పరిశీలించారు అనంతరం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రహరీ గోడను కూల్చేయమని ఆదేశాలు జారీ చేశారు,జిన్నారం తహసీల్దారుతో ఫోన్లో మాట్లాడి భామన్ చెరువు ఆక్రమణలను ఇరిగేషన్

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను తక్షణమే అమలు చేయాలి

## - కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి
## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**కూకట్ పల్లి( ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గ బాలానగర్ మండల స్థాయిలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కమిటీ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన పించను దారులకు సకాలంలో పింఛన్లు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా 6 గ్యారంటీలను జాప్యం చేయకుండా వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజల్ని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. గత రెండు రోజులుగా వర్షాల కారణంగా ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు పడే అవకాశాలు ఉంటాయని, ముఖ్యంగా చరబండ రాజు నగర్, కళ్యాణ్ నగర్, నవజీవన్ నగర్, సాయి నగర్ పలు బస్తులను అలర్ట్ చేయాల్సిన అవసరం ఉందని జోనల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. అందుకు వెంటనే సానుకూలంగా కమిషనర్ స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాలానగర్ మండల కమిటీ సభ్యులు పి.శంకర్, ఏ.విజయ, దామోదర్, రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

## - ఓజిలి ఎస్ఐ కె .స్వప్న

**ఓజిలి (ప్రశ్న న్యూస్)** వినాయక చవితి ఉత్సవాలు ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా నిర్వహించుకోవాలని ఓజిలి ఎస్ఐ కె. స్వప్న ప్రజలకు సూచించారు. ఆమె మాట్లాడుతూ పెద్ద శబ్దాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు.వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని "హెచ్‌టిటిపిఎస్//గణేష్‌ఉత్సవ్.నెట్‌కు"కు హాయ్ అని టైప్ చేసిన తరువాత ఒక లింక్ వస్తుందని ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు. ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్‌మిట్ చేయాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. మండల వ్యాప్తంగా పోలీస్ యాక్టు అమలులో ఉందని, ఎవరైనా ఉల్లంఘిస్తే సెక్షన్ 32 పోలీస్ యాక్టు ప్రకారం కాని లేదా బీఎన్ఎస్ సెక్షన్ 223 ప్రకారం ఆరు నెలల శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా లేదా రెండూ విధించబడతాయన్నారు. నిర్వాహకులు ముందుగా పోలీసు అనుమతి తీసు కోవాలన్నారు. రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియో గించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబంధించిన రూటు మ్యాప్‌ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, అస్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి పూర్తి వివరాలను పోలీస్ స్టేషనుకు అందజేయాలన్నారు.

పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో వేడుకలు చేసుకునే వారు తప్పనిసరిగా ఆయా విభాగపు అధికారులు, సంస్థల యజమానుల అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, మార్గం, నిమజ్జనానికి వినియోగించే వాహనం వివరాలను విధిగా తెలియజేయాల న్నారు.నిమజ్జనానికి మంచి కండీషన్‌లో



ఉండే వాహనం, అనుభవం కలిగిన డ్రైవరును ఉపయోగించాలన్నారు. ఆయా విగ్రహ మండపాల వద్ద నిరంతరం కాపలా, తాత్కాలిక సీసీ కెమెరాలు వంటివి కమిటీలు సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలు, విగ్రహాలు రోడ్డుపై ఉండ రాదని, బ్యానర్లు/ఫ్లెక్సీలతో ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్య లు తీసుకుంటామన్నారు. ఊరేగింపు సమయంలో పోలీస్ అనుమతి లేకుం డా వేషధారణలు, డీజే వంటివి నిషేధమన్నారు. అనుచిత, అసభ్య ప్రదర్శ నలు లేకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు.

# ఘనంగా ఐవిఎఫ్ అధ్యక్షులు ఉప్పల లక్ష్మీ నరసయ్య జన్మదిన వేడుకలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముషిరాబాద్ డివిజన్ ఐవిఎఫ్ అధ్యక్షులు ఉప్పల లక్ష్మీనరసయ్య జన్మదిన వేడుకలను ఘనంగా ఐవిఎఫ్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీర్వాదంతో మాకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్నామని, ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామని, భగవంతుడు ఆశీర్వాదంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ తెలంగాణ స్టేట్ కో ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్ గుప్తా, సికింద్రాబాద్ జోన్ ఐ వి ఎఫ్ అధ్యక్షులు బెల్దా రవికుమార్ గుప్తా, గుండా శ్రీనివాస్ గుప్తా,ఐ వి ఎస్ సికింద్రాబాద్ జోన్ కోశాధికారి చింత వెంకటరాజు గుప్తా , ఐ వి ఎఫ్ సికింద్రాబాద్ జోన్ ప్రాజెక్టు చైర్మన్ బాబురావు గుప్తా. తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ గురుకులాల్లో బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి

- శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బతీసే గురుకుల కార్యదర్శి నిర్ణయాలపై చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి నివేధించాలని ఎమ్మెల్సీ కోదండరాం కు ఏ ఐ వై ఎఫ్ బృందం వినతి
- ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎస్సీ గురుకులాల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులను భోధించడానికి బ్రహ్మకుమారీస్ సంస్థతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గురుకుల కార్యదర్శి వివిఎస్. అలగు వర్షిని సెప్టెంబర్ 2న ఒప్పందం చేసుకోనున్నారని,అయితే ఆధ్యాత్మికం పేరుతో మత ఛాందస విధానాలను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు అధ్యాపకులు కోదండరాం కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఆర్ఎస్ ఎస్ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లల్లోకి చొప్పించే విధంగా బ్రహ్మకుమారీస్ సంస్థ తో ఒప్పందం ఉన్నదని ఆరోపించారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధానాలను అవలంబించాలని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 %ఖ్షష్ట్ర% అధికరణలో స్పష్టం చేశారన్నారు. కానీ, గురుకులాల్లో విద్యార్థులపై మత బోధను రుద్దుతున్నారా? అనే అనుమానాన్ని కల్గిస్తున్నాయని వారు అన్నారు. గురుకులాల పరిధిలోని విద్యార్థుల్లో ఆందోళనను తగ్గించి, ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఈ తరగతుల్లో ప్రధానంగా ధ్యానం, మోటివేషన్, ఆందోళన నుంచి బయటపడడం వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సైకాలజిస్టులతో క్లాసులను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ గురుకులాల్లో ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల్లో స్టూడెంట్ కౌన్సెలింగ్ సెల్ మూతపడ్డాయని, వాటిని సత్వరమే నియామకాలు చేపట్టి కౌన్సిలర్లు,మానసిక నిపుణుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కానీ, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మానసిక ఒత్తిడికి గురయ్యేటప్పుడు సైకాలజిస్టులతో క్లాసులు చెప్పించాలే తప్ప ఆధ్యాత్మిక భావజాలాన్ని రుద్ది చొప్పించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకునేలా కోదండరాం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, ఒప్పందాన్ని రద్దు చేయించేలా చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ వినతిలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.



# అకాల వర్షానికి కూలిపోయిన ఇల్లు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి టిఆర్ఎస్ నాయకులు డిమాండ్



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడం వలన కొల్చారం మండలంలోని భారీగా వర్షం కురవడంతో రైతులకు పంట నష్టం ఆస్తి నష్టం జరగడంతో తుక్కాపూర్ గ్రామానికి చెందిన గుడ్డోళ్ల మల్లవ్వ తుక్కపూర్ ఇల్లు వానలకు పూర్తిగా కూలిపోవడంతో ప్రభుత్వం వారి కుటుంబాన్ని కి నష్టపరిహారం అందజేయాలని వారికి ఒక డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయవలసిందిగా బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్ల ఆంజనేయులు, ఆరే రవీందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్థాయి ప్రజల గుండెల్లో నిలిచిన మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డా భాగ్యరాజ్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా తూప్రాన్ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో స్థాయిలో నిలిచిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని బడుగు బలహీనత వర్గాల ఆశ జ్యోతి రాష్ట్ర ప్రజల అన్నదాతలకు అండ సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా ఆరు అయితే ప్రామాణికంగా సంతృప్తి స్థాయిలో పేదలందరికీ సంక్షేమ పలలు అందించిన మహనీయుడు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఉన్నంత విద్య చదివించిన విద్య దాత ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత వంట ఎండిన రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయానికి పండుగలు మార్చిన రైతు బంధువులు జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రాష్ట్రానికి సస్యశ్యామలం చేసిన మహానేత అలాంటి మహా నేత 15 సంవత్సరాలు అయినా చిరస్థాయిలో ప్రజల గుండెల్లో నిలిచి అలాగే ఉన్నారని కొని ఆడారు పారదర్శకమైన పారిశ్రామిక విధానంతో పెట్టుబడులకు వరదతుల చేసి ఉపాధి అవకాశాలను పుష్కలంగా కల్పించిన వైఎస్ఆర్ మూడుపోర్టులు నిర్వహించే ఎగుమతులకు రాష్ట్రానికి కేంద్రంగా మార్చాడు ఐటి మతంలో 56% వృద్ధి సాధించారు ఆర్థిక మద్యం ముప్పును ఎలా ఆదిగమీంచాలో చాటిచెప్పి అభివృద్ధికి సరైన మీద న నిర్వచనం చెప్పారు సంక్షేమ అభివృద్ధి పథకంలో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకం నిలిచిన మహానేత వైయస్సార్ అమలు చేసిన పథకాలను కేంద్రం అనేక రాష్ట్రాలకు చేపట్టే పరిపాలన జోడించి సమయానికి నాంది పలికిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలకొల్లు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పిన మహానేతలి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2014 మే 14న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా పాలుపై తొలి సంతకం చేసిన రైతు రాజ్యానికి ప్రవేశాలకు పునాది వేశారు పంటలు పండగ విద్యుత్ చార్జీలు కట్టలేని రైతులపై టీడీపీ సర్కారు రాక్షసింగా బనాయించిన కేసులకు ఒక సంతకంతో ఎత్తివేయడం ద్వారా పాలకులు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పారు 1100 కోట్ల వ్యవసాయ విధి బకాలను మాఫీ చేశారు దాదాపు 35 లక్షల పైగా పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించినారు 400 కోట్లతో మొదలైన వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఆ తర్వాతే ఏడాదికి 6000 కోట్ల చేసిన ఉచిత విద్యుత్ హామీలపై వెనక్కు తగ్గలేదు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తే విద్య విద్యుత్ తీగలపై



బట్టలు ఆర్ఎస్కోవాల్సిందని ఎగతాళి చేసిన నేతలు కూడా అధికారం వలువ వచ్చాక పథకానికి కొనసాగించాల్సిన పరిస్థితి కల్పించారు.

# భారీ వర్షాలు దృష్ట్యా పల ప్రాంతాలను సందర్శించిన సిపి సురేష్ బాబు



**చౌటుప్పల్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ పోలీస్ స్టేషన్, మల్కాపురం చెరువు, పంతంగి టోల్ గేట్ లను సీపీ సుధీర్



బాబు సందర్శించారు. ప్రజలు, వాహన దారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తీసుకోవలసిన నష్టనివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. టోల్ గేట్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# కాఫర్ దొంగల ముఠా అరెస్ట్

- 14మంది నిందితుల అరెస్ట్ రిమాండ్
- రూ.10 లక్షల విలువైన 120 కేజీల కాఫర్
- ఒక ఆటో, 2 బైకులు స్వాధీనం





**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** భూగర్భ కేబుల్స్ దొంగల గుట్టు రట్టు చేశారు బోయిన్ పల్లి పోలీసులు. 14మంది నిందితుల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడంతో రూ. 10లక్షల విలువైన 120కిలోల రాగి (కాపర్), ఒక ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఉత్తర మండలం డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ తెలిపారు.. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ గత నెల బీఎస్ఎన్ఎల్ అధికారి ఇచ్చిన పిర్యాదు మేరకు బోయిన్ పల్లి పోలీసులు రంగంలోకి దిగి ఈ కేసును చెదించారని తెలిపారు. భూగర్భ కేబుల్ పనులు చేసే కూలీలే సులభంగా డబ్బులు సంపాదించడం కోసం కేబుల్స్ చోరీ చేసి అమ్మడం ప్రవృత్తిగా మార్చుకున్నారని పేర్కొన్నారు. ఈ కేసును చేదించడంలో సీసీ కెమెరాల దృశ్యాలు చాలా కీలకంగా పని చేశాయని చెప్పారు. తాము అమర్చిన భూ గర్భ కేబుల్స్ ను దొంగలిస్తే అధిక మొత్తంలో సంపాధించవచ్చని ఆలోచన చేశారు. అందులో భాగంగా ప్రభుత్వ సంస్థ బీఎస్ఎన్ఎల్ భూగర్బ కేబుల్ ను కట్ చేసి అందులో ఉన్న కాఫర్ ను దొంగిలించి అమ్మకాలు చేపట్టారు స్థానిక బోయినిపల్లి ప్రాంతంలో జాతీయ రహాదారి వెంబడి ఉన్న బీఎస్ఎన్ఎల్ భూగర్భకేబుల్ ను అర్ధరాత్రి సమయంలో కేబుల్ పనులు చేసే పని వారి దుస్తులు ధరించి కేబుల్ ను కట్ చేసి ఆటోలో తరలించినట్లు చెప్పారు. పోలీసుల విచారణంలో వెలుగులోకి వచ్చింది ఈ వ్యవహారం వెనకాల మొత్తం 20మంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అందులో హయత్ నగర్ లో నివాసం ఉంటున్న మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలకు చెందిన 12 మంది నిందితులను, కాపర్ ను కొనుగోలు చేసిన రిసీవర్లు పెద్ద అంబార్ పేట్, హయత్ నగర్ లకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు వెల్లడించారు. ఈ కేసులో సూత్రదారి తోపాటు మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఈ దొంగతనాల వలన వారికి దొరికేది వెలలోనే ఉంటుంది కానీ కంపెనీలకు కోట్లల్లో నష్టం ఉంటుందని అన్నారు. అంతే కాకుండా భూగర్భ కాఫర్ కమ్యూనికేషన్ కేబుళ్లను దొంగిలించడం వల్ల అంతరాయం జరుగుతుందని చెడ్డపేరు రావడం బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఇతర నెట్ వర్కులకు మారిపోవడం జరుగుతుందని వివరించారు. ఈ తరహా చోరిని ఛేదించిన ఘనత బోయిన్ పల్లి పోలీసులకే దక్కుతుందని, ఈ కేసు చేదించడంలో బోయిన్ పల్లి సీఐ బీ. లక్ష్మీ నారాయణ రెడ్డి, డి ఐ సర్దార్ నాయక్, ఎస్ఐ డీ. తుల్జారామ్, హెడ్ కానిస్టేబుల్ అనిల్ కుమార్, కానిస్టేబుల్ రమేష్ మురళి, శివ కుమార్, రాజేష్ , శ్రీనివాస్ కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు.

# సర్వే నంబర్ 740 భూమి కొలతలు

## అమీన్పూర్ తహసీల్దార్ రాధ ప్రకటన



**అమీన్పూర్ (ప్రశ్న న్యూస్)** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం అమీన్పూర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి స్థానిక తహసీల్దార్ రాధ పత్రికా ప్రకటన విడుదల చేశారు.తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు డబ్ల్యు పి నెంబరు 18302 ఆఫ్ 2024 ను అనుసరించి అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 740 సర్వే నెంబర్ గల పోరంపోకు భూమిని 10వ తేదీ 9వ నెల 2024న భూమి కొలతలు వేస్తున్నామని తెలిపారు.ఇందు మూలంగా 740 సర్వేనెంబర్ గల పోరంపోకు భూమికి చుట్టూ ఉన్న 731,732,733,741 సర్వే నెంబర్లు కలిగినటువంటి భూముల పట్టాదారులు సర్వే నిర్వహించే రోజు హాజరుకావాలని తాహసీల్దార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇట్టి పత్రికా ప్రకటనను నోటీసుగా భావించవలసిందిగా 740 పోరంపోకు భూమికి చుట్టూ ఉన్న భూ యజమానులను ఉద్దేశించి ప్రకటన ద్వారా తెలిపారు.

# భారీ వర్షాలకు జిల్లాలో వరద నష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక ఎప్పటికప్పుడు అందజేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోభారీ వర్షాల కారణంగా జిల్లాలో ఆస్తి నష్టం ప్రాణనష్టం, పంట నష్టం, శాఖల వారీగా జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాల వలన వరద నష్టాన్ని అంచనా వేస్తున్నామని వివరించారు.జిల్లాలో ఇప్పటివరకు 165 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారి ద్వారా అంచనా వేశామని, పంచాయతీరాజ్ 09 రోడ్లు ,ఆర్ అండ్ బి-11 రోడ్లు దెబ్బతిన్నాయని నివేదికలు అందజేశారని చెప్పారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ఒక చెరువు, ఒక కెనాల్ బ్రి చ్ అయినట్లు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు (07) పాక్షికంగా దెబ్బతిన్నాయని విద్యాశాఖ అంచనా వేశారని చెప్పారు. పాపన్నపేట మండలం కొంపెల్లి గ్రామంలో ఒక పశు మృతి చెందిందని జిల్లాలో 223 ఇండ్లు పాక్షికంగ దెబ్బతిన్నట్లు అంచనా వేశామని చెప్పారు. ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని , ఆర్డబ్ల్యూఎస్ విభాగం ద్వారా సురక్షితమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ సెక్రటరీలు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలని సంబంధిత జడ్పీ సీఈవో, డిపిఓ ను ఆదేశించారు.వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టివైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో ఎల్లయ్య జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి శ్రీరామ్ ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిని మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** ధర్పల్లి మండల కేంద్రంలో విష జ్వరాలు ప్రబలించడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రిని మండల ప్రత్యేక అధికారి ఎం.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న సందర్భంగా దోమలు పెరిగి జ్వరాలు అధికంగా వస్తున్నందున ప్రభుత్వ ని సందర్శించి ఆస్పత్రి వైద్యుడు డాక్టర్.సుశాంత్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు వర్షాలు అధికంగా కురుస్తున్న సందర్భంగా దోమలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకొని దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు డాక్టర్.సుశాంత్, ఎంపీడీవో బాలకృష్ణ,గ్రామ కార్యదర్శి సైపోద్దీన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## మంథని మున్సిపల్ చైర్మన్ రమా దేవి





మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోగత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు గోదావరి నది తో పాటు ఎగువన ఉన్న డ్యామ్లలో కి వచ్చి చేరడం వలన ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లను ఎత్తి అధికారులు నీటిని గోదావరి నది ద్వారా కిందికి వదలడం జరుగుతుందని దీనివలన గోదావరి నది యొక్క నీటిమట్టం పెరిగి వరద ఉధృతి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంథని మున్సిపల్ చైర్మన్ రమా కోరారు. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండి వరద ఉధృతి పెరిగినట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని లేనిపక్షంలో తీవ్ర నష్టాన్ని ఎదుర్కోనవలసి వస్తుందని అటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సైతం ఎప్పటికప్పుడు అధికారులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడి అప్రమత్తం చేస్తున్నారని వరద కు సంబంధించిన ఉధృతిని తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ పోలీస్,రెవెన్యూ,మున్సిపల్ తదితర శాఖలను సమన్వయం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు వరద వలన ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం తో పాటు పునరావాస కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# బిసి డిక్లరేషన్ అమలు చేయాలి



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు కలిసి బీసీ రిజర్వేషన్లు 42 శాతం మాకెంతో మీకు అంతా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ డిక్లరేషన్ లో బీసీ కులగర్ణ చేస్తారని హామీ ఇచ్చి ఇప్పుడు దాన్ని చేయకుండా స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహిస్తానని బీసీ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాము యావత్ తెలంగాణ బిసి సంఘాలు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. బీసీ కుల ధర్నా చేయకపోతే రాబోయే కాలంలో తీవ్రమైన పరిణామం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మల్కాజిగిరి కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడి చేసిన బీసీ జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్, సెక్రటరీ పూస శివతేజ గంగపుత్ర మరియు మహేష్ గౌతమ్ ఇతరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల, వరద సాయంపై
# సమీక్ష లో సీఎం రేవంత్ రెడ్డి



మంథని ( ప్రశ్న న్యూస్) భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో అధికారులు అలర్ట్ గా ఉండాలి. కలెక్టరేట్ ల్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి.కమాండ్ కంట్రోల్ సెంటర్ లో వ్యవస్థ ను సన్నద్ధంగా ఉంచుకోవాలి. భారీ వర్షాల సమయంలో అత్యవసర సేవల కోసం రాష్ట్రంలోని .8పోలీస్ బెటాలియన్ల కు ఎన్డీఆర్ఎఫ్ తరహా లో శిక్షణ ఇవ్వాలి. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు.ప్రజలకు జరిగిన నష్టం పై తక్షణమే అధికారులు స్పందించాలి.వరదల్లో చనిపోయిన పశువులు, మేకలు,గొర్రెల కు పరిహారం పెంచాలి.వరద నష్టం పైన కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలి.తక్షణమే కేంద్ర సాయం కోరుతు లేఖ .జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతు లేఖ. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతు ప్రధాని నరేంద్ర మోదీ కి లేఖ రాశారుప్రభావిత జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి, కొత్త గూడెం, మహబూబాబాద్, సూర్యాపేట కలెక్టర్ల లకు తక్షణ సాయం కోసం 5 కోట్లు అందించారు ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి. పాల్గొన్నారు

# వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు చర్యలు.**

**మంథనిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**మంథని (ప్రశ్న న్యూస్)** జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్. తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని గౌతమేశ్వర ఆలయ పరిసరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పరిశీలించారు. మాట్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, సాయంత్రం నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కూడా నీరు విడుదలయ్యే అవకాశం ఉన్నందున, మంథని పరిసర ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేస నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు, ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.బొక్కల వాగు ఉధృతంగా ప్రవహిస్తోందని , జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీలలో పారిశుధ్య నిర్వహణ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ , మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, తహసిల్దార్, రాజయ్య మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు
# అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్‌చెరులో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన**

**జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష**



**పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్)** గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ నుండి అతి వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు సోమవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలతో పాటు సాకి చెరువు,చిన్న వాగు,పాటి చౌరస్తాలోని సబ్ స్టేషన్ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలతో ప్రభావంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం తరఫున అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నామని అన్నారు.జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇప్పటికే రక్షణ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రజలు అత్యవసర పరిస్థితులలో స్థానిక పోలీసులను లేదా జిహెచ్ఎంసి అధికారులను సంప్రదించాలని కోరారు.ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు.అనంతరం రామచంద్రాపురంలో పర్యటించిన ఎమ్మెల్యే అక్కడి పరిస్థితులను పరిశీలించి భారీ వర్షాల కారణంగా ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బల్దియా డిసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి.

**- వరద నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**





**మంథని ( ప్రశ్న న్యూస్)** జిల్లాలోని వరదలు, నీటి వనరుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ నేపథ్యంలో చెరువులు, కుంటలు ఇతర నీటి వనరులలో నీటి నిర్వహణ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరదలు, నీటి వనరుల నిర్వహణ పై స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ జే.అరుణ, అడిషనల్ కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంటలలో ప్రస్తుత నీటి నిల్వలు, వస్తున్న వరద ను అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, మత్తడి దూకే చెరువులు, కుంటల కారణంగా ఎక్కడైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు ముంపుకు గురై అవకాశం ఉంటే వెంటనే సదరు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ గోదావరి నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుందని, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నీటిని విలువలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ వరద నీటికి దిగువకు విడుదల చేయాలని, వరద నీరు విడుదల చేస్తున్న సమయంలో కింద మత్స్యకారులు, గొర్రె కాపరులు మొదలగువారు ఉండకుండా చూడాలని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.(ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదిరి పడిందా.. బెదిరి పడిందా.. ఆ గుడ్డేలుగు

**- రోజంతా ఈదుతూనే ఆ బావిలో గుడ్డేలుగు**

**- అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం**





**ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్)** తిండిని వెతుకుతూ వచ్చిందో బాంబులు పేలిస్తే బెదిరి వచ్చిందో తెలియదు కానీ, ఓ వ్యవసాయ బావిలో పడింది గుడ్డేలుగు. ఆదివారం రాత్రి బావిలో పడితే శబ్దాలు విన్న రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు బావిలో నిచ్చలను కట్టి బయటకు వస్తుందని వెళ్లిపోయారు. రోజు గడిచింది ఆయన బావిలో ఈదుతూ నరకయాతన అనుభవిస్తుంది. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ బావిలో దీనంగా చూస్తుంది ఆ గుడ్డేలుగు. తెల్లారే వరకు బ్రతుకుతుందో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలు కోల్పోతుందో తెలియదు కానీ, ఆ గుడ్డేలుగు బావిలో ఈదుతున్న శబ్దాలు మాత్రం అందరికీ వినిపిస్తున్నాయి. బావి దగ్గరికి వెళ్లిన ప్రతి ఒక్కరికి బ్రతకడం కోసం పరితపిస్తున్న గుడ్డేలుగు దృశ్యాలు కనిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లె గ్రామంలోని ఓ వ్యవసాయ బావిలో గుడ్డేలుగు పడి ప్రాణాలు కాపాడుకోవడం కోసం పరితపిస్తుంది. బావిలో గుడ్డేలుగు పడి ఈదుతూ, అరుస్తున్న శబ్దాలు విన్న రైతులు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు బావి దగ్గరికి చేరుకొని నిచ్చన్లు ఏర్పాటు చేశారు. బావిలో పడ్డ గుడ్డేలుగు బయటకు రాక నీటిలో ఈదుతూ ప్రాణాలు కాపాడుకోవడం కోసం పరితపిస్తుంది. అటవీశాఖ అధికారులు గుడ్డేలుగును క్షేమంగా బయటకు తీసి అడవిలో వదిలే ప్రయత్నం చేయక, బయటకు అదే వస్తుందని నిచ్చెను ఏర్పాటు చేసి వెళ్లడంపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### క్రషర్లపై పెద్ద ఎత్తున విమర్శలు

బడా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, శ్రీమంతులు ఏర్పాటు చేసుకుని సొమ్ము చేసుకుంటున్న క్రషర్లు అడవిలో జంతువుల పాలిట శాపంగా మారాయి. క్రషర్లతో జంతువులు, పంటలు ఆగమైపోతున్నాయని రైతులు గుండెలు బాదుకుంటున్నారు. సాగు చేసిన పంటలపై పడిన దుమ్ముతో పంటలు ఎదగలేక తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద వాళ్లకు చెందిన క్రషర్లు కావడంతో ఏమనలేని పరిస్థితులు ఉన్నాయంటున్నారు. ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న క్రషర్లపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# వాగులు, వంకల వద్ద గట్టిగా నిఘా పెట్టండి

**- పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్యవంత జిల్లాగా తీర్చిదిద్దండి - పంట నష్టం పై ప్రాథమిక నివేదికలు ఇవ్వండి**



**నంద్యాల :** భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి బ్రిడ్జిలపై ప్రవహిస్తున్న నీటికిరువైపులా నిరంతర నిఘా ఉంచి రాకపోకలకు అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా భారీ వర్షాలు, పిజిఆర్ఎస్, సంక్షేమ హాస్టళ్ల పనితీరు, ఈ-పంట, పారిశుధ్యం, రక్షిత మంచినీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో బ్రిడ్జిలపై పారుతున్న నీటిలోకి రాకపోకలు నిలుపుదల చేసి ఇరువైపులా నిరంతర నిఘా ఉండాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలోని అన్ని మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ... అక్కడి ప్రజానీకానికి సంబంధిత అధికారులు అందుబాటులో వుండి అత్యవసర సేవలు అందించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలు, పండ్ల తోటలు, పశు నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికలు అందజేయాలని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల క్షేత్రస్థాయిలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వాలని అంకెల గారిడి ఇస్తే తాను ఒప్పుకోనని స్పష్టం చేశారు. జిల్లాలో ఇ-పంట నమోదు నత్త నడకగా నడుస్తోందని ఇప్పటికే పూర్తయింటే ప్రయోజనకరంగా ఉండేదని... నిర్ణీత గడువులోగానైనా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 27,203 మట్టి మిద్దెలు ఉన్నాయని... వర్షాల వల్ల పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న గృహాల నివేదికలు ఇవ్వాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన స్థితిలో ఉన్నాయని వర్షాల నేపథ్యంలో పారిశుధ్య చర్యలు ముమ్మరం చేసి ఆరోగ్య జిల్లాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం ఉండి వేంపెంట గ్రామంలో 30 డయేరియా కేసులు నమోదయ్యాయన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో అధ్వాన పరిస్థితిలో పనిచేస్తున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకరి మీద ఒకరు చెప్పుకోకుండా సమన్వయంతో పనిచేసి డయేరియాను నియంత్రణలోకి తెస్తూ ఇకపై ఏ ఒక్క కేసు నమోదైన ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.దజిల్లాలో ఉన్న 142 సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఇవ్వడం లేదని ఆదివారం జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఇకపై ఏ హాస్టల్లోనైనా ప్రభుత్వ మెనూ ప్రకారం ఇవ్వకపోతే తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత హాస్టళ్లను ఆర్డీవోలు, తాసిల్దారులు, స్పెషల్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తూ వాస్తవ నివేదికలను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ. పద్మజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు(

# మీ కష్టాలను గట్టెక్కించే బాధ్యత మాదే

పొలాలను, మంత్రివర్గ సహచరులతో కలిసి పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా సూర్యాపేట జిల్లాలో సమీక్ష నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టంపై వివరాలు తెలుసుకుని తక్షణ సహాయం కోసం జిల్లాకు రూ.5 కోట్ల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రాణనష్టం జరిగిన కుటుంబాలకు రూ.5 లక్షలు, పశువులు చనిపోతే రూ.50 వేలు, పంట నష్టం జరిగితే ఎకరాకు రూ.10 వేల పరిహారానికి ఆదేశాలు ఇచ్చామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్నీ విధాలా అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి వరద బాధితులకు పిలుపు ఇచ్చారు. అంతకుముందు రేవంత్ రెడ్డి ఉదయం రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించడం జరిగింది. వరదల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం, వరదల్లో చనిపోయిన పశువులు, మేకలు,గొర్రెల కు పరిహారం పెంచాలి. వరద నష్టంపైన కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలి. తక్షణమే కేంద్ర సాయం కోరుతూ లేఖ రాయాలి. జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతూ లేఖ రాయాలి. ప్రభావిత జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, మహబూబాబాద్, సూర్యాపేట కలెక్టర్ల లకు తక్షణ సాయం కోసం ఒక్కో జిల్లాకు రూ.5 కోట్ల సాయం చేస్తున్నాం" అని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# బుల్‌డోజర్ యాక్షన్‌పై సుప్రీంకోర్టు సీరియస్

వెంటనే అధికారులు ఆ నిందితుడి ఇల్లు కూల్చి వేశారు. దీనిపైనే అడ్వకేట్స్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "కొడుకు తప్పు చేస్తే తండ్రి కట్టుకున్న ఇల్లుని కూల్చివేయడమేంటి" అని ప్రశ్నించారు. ఇది సరికాదని స్పష్టం చేశారు. నేరస్థులు అని నిర్ధరణ అయినప్పటికీ ఇళ్లు కూల్చివేసే హక్కు లేదని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఈ బుల్‌డోజర్ జస్టిస్‌పై ఎన్నో వివాదాలు కొనసాగుతున్నాయి. ఇదేం న్యాయం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మద్దతునిచ్చే వాళ్లు ఉన్నప్పటికీ అదే స్థాయిలో వ్యతిరేకత కూడా వ్యక్తమవుతోంది.

# వరద ప్రాంతాల్లో డ్రోన్లతో ఆహారం సరఫరా

ప్రాంతాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు అందించడం కష్టంగా మారింది. దీనిపై దృష్టి సారించిన అధికార యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో ఆహారం సరఫరా చేసేందుకు సన్నద్ధమవుతోంది. బోట్లు, హెలికాప్టర్లు సైతం వెళ్లలేని ఇరుకు ప్రాంతాల్లో ఆహార సరఫరాకు ప్రత్యామ్నాయంగా డ్రోన్ల వినియోగంపై ఫోకస్ చేసింది. అందుబాటులో ఉన్న 3 డ్రోన్లతో విజయవాడ కలెక్టరేట్ వేదికగా ట్రయల్ రన్‌ను అధికారులు నిర్వహించారు.

### పర్యవేక్షించిన సీఎం

సీఎం చంద్రబాబు స్వయంగా ఈ ట్రయల్ రన్‌ను పర్యవేక్షించారు. ఓ మినీ హెలికాప్టర్‌లా ఉండే ఈ డ్రోన్లు ఎంత బరువు మోయగలవు.? ఏయే ప్రదేశాల వరకూ వెళ్లగలవు.?, మార్గమధ్యలో ఏమైనా అడ్డంకులు వస్తే ఎలా తప్పించుకుని రాగలవు.? వంటి అంశాలను ఈ రన్‌లో పరిశీలించారు.

ట్రయల్ రన్ తర్వాత దాదాపు 8 నుంచి 10 కిలోల వరకూ ఆహారం, మెడిసిన్, తాగునీరు వంటివి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. వీటిని ఏ మేరకు వినియోగించుకోవచ్చో పరిశీలించి ఫుడ్ డెలివరీ డ్రోన్లు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ట్రయల్ రన్‌కు 3 ఫుడ్ డెలివరీ డ్రోన్లను వినియోగించగా మరో 5 డ్రోన్లు సిద్ధంగా ఉంచారు.

### రంగంలోకి నేవీ హెలికాప్టర్లు

మరోవైపు, వరద సహాయక చర్యల కోసం ఇప్పటికే నేవీ హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా బాధితులకు ఆహారం, మంచినీరు సరఫరా చేస్తున్నాయి. విజయవాడ నగరంలో 78, కృష్ణా జిల్లాలో 81 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా 17 చోట్ల తెగిపోయిన రోడ్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

### సీఎం ఆగ్రహం

అటు, విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలన అనంతరం సీఎం చంద్రబాబు మరోసారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో కొందరు అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సహాయక చర్యల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. బాధితులకు సహాయం అందించడంలో ఇప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యం వీడడం లేదని స్వయంగా తానే రంగంలోకి దిగినా ఇంకా మొద్దనిద్ర వీడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుకున్న స్థాయిలో ఆహారం తెప్పించగలిగినా పంపిణీ విషయంలో జాప్యం జరగడంపై అసంతృప్తి వెలిబుచ్చారు. పని చేయడం ఇష్టం లేకపోతే ఉద్యోగాలు వదిలేసి ఇంటికి వెళ్లాలని ప్రజలు బాధల్లో ఉంటే అండగా ఉండాల్సింది పోయి ఇలా ప్రవరిస్తే సహించేది లేదని క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది.

# 11 జిల్లాల ప్రజలు జాగ్రత్త

పంపుతున్నట్టు సీఎస్ తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని.. నీటి పరిమాణం ఎక్కువైతే పరీవాహక ప్రాంతాల్లో ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుంచి వచ్చే వరద గురించి తెలుసుకొని జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకోవాలని సీఎస్ సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని ఆదేశించారు.

హైదరాబాద్ నుంచి ఏ రకమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని కలెక్టర్లను సీఎస్ శాంతి కుమారి తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్‌లను సైతం సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# సాయం చేయకుండా మా మీద బురద చల్లడమేంటి.?

వేడెక్కాయి. అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. కాగా వరద బాధిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించిన తర్వాత ఖమ్మంలో నిర్వహించిన సమావేశంలో ప్రతిపక్షాలపై ఆయన చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.

అమెరికాలో ఉన్న కేటీఆర్ ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం 27 ఆగస్టు రోజు పలు తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని ప్రభుత్వం అలెర్ట్‌గా ఉండాలని తెలియజేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అయినా రాష్ట్రంలోని కుంభకర్ణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. "ఎలాంటి ముందుజాగ్రత్తలు లేవు. స్థానిక ప్రజలకు హెచ్చరికలూ లేవు..! రేవంత్ సర్కార్ నేరపూరిత నిర్లక్ష్యం ఖరీదు ఒక యువ శాస్త్రవేత్తతో పాటు సుమారు ఇరవై మంది ఈ వరదల్లో ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

ఒక మంత్రి హెలికాప్టర్లు దొరకలేదంటాడు. మరొక మంత్రి, ఈ రాష్ట్రానికి సీఎం లేనట్టు పక్క రాష్ట్రపు సీఎంకు ఫోన్ చేస్తాడు. మూడో మంత్రి ఫోటోలకు పోజులకే పరిమితమవుతాడు. జరగాల్సిన నష్టమంతా జరిగాక పూల డెకరేషన్ స్టేజీ మీద కూర్చొని వరదల మీద సమీక్ష చేసే చీఫ్ మినిస్టర్ ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు. వరదలొస్తే సాయం చేయకుండా ప్రతిపక్షం ఏం చేస్తుందని ప్రశ్నిస్తాడు..!" అని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ పోస్ట్ చేశారు.

ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి హరీష్ రావు కూడా విమర్శలు ఎక్కుపెట్టారు. వరద ప్రాంతాల్లో బాధితులను ఆదుకోవటంలో రేవంత్ సర్కార్ విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. ప్రజల ఆగ్రహాన్ని ప్రతిపక్షాల మీదికి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బాదితులకు సాయం చేయాల్సిందిపోయి ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వంలో ఉన్నా తమను విమర్శించటమే రేవంత్ రెడ్డిని అలవాటైపోయిందని హరీష్ విమర్శించారు. సాయం చేయగలిగే స్థాయిలో ఉండి కూడా ప్రతిపక్షంపై నిందలు వేయటం వల్ల చేసిన తప్పులు ఒప్పులవుతాయా అంటూ ప్రశ్నించారు.

ఈ వదల్లో నిజానికి ఎంత మంది మరణించారో తేల్చాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ డిమాండ్ చేసినట్టుగానే ఇప్పుడు వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు 25 లక్షలు ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# రేవంత్‌కు సుప్రీం నోటీసులు

**ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు :** వాతావరణ శాఖ చెప్పిందని, కానీ ఆ హెచ్చరికలను చంద్రబాబు సర్కారు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. ఇవి ప్రభుత్వ అలసత్వం వల్ల వచ్చిన వరదలు అని స్పష్టం చేశారు. వరద బాధితులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎటు చూసినా నీరే కనిపిస్తోందని, బాధితులు ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఒక్కరికి కూడా ప్రభుత్వ ఆర్థిక సాయం అందలేదని మండిపడ్డారు. కనీసం తినడానికి తిండి కూడా లేదని, ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారని, వారి కన్నీరు కూటమి ప్రభుత్వానికి కనిపించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇంతకంటే భారీ వర్షాలు కురిసినా, వాలంటీరు వ్యవస్థ సాయంతో పరిస్థితులను చక్కదిద్దామని చెప్పారు. ఇవాళ విజయవాడ సింగ్ నగర్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేస్తే ఎలా సరిపోతాయని జగన్ ప్రశ్నించారు. లక్షల సంఖ్యలో వరద బాధితులు ఉంటే, 6 పునరావాస శిబిరాలు ఎలా సరిపోతాయని నిలదీశారు. విజయవాడలో వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చూస్తే, ప్రభుత్వం స్పందించిన తీరు ఏమాత్రం ఆయోదయోగ్యం కాదని విమర్శించారు.నాటి ఓటుకు నోటు కేసు విచారణలో భాగంగా ఈ వ్యాఖ్యలు ఇంతకుముందే చేసిన సుప్రీం ఇప్పుడు మళ్ళీ నోటీసులు ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణకు సీఎం గా రేవంత్ రెడ్డి ఉన్నారని, ఈ కేసును మధ్యప్రదేశ్ కు బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి తరఫున పిటిషన్ దాఖలు చేయగా దీనిపై అత్యున్నత ధర్మసనం న్యాయవ్యవస్థ పై ఇటువంటి అనుమానాలు మంచిది కాదు అని తేల్చింది. ఏదో జరిగిపోతుందని ఊహాజనిత వ్యాఖ్యలు చేయడం న్యాయవ్యవస్థ పట్ల గౌరవం అనిపించుకోదని ధర్మాసనం ఘాటుగా స్పందించింది. కావాలంటే సీఎం రేవంత్ కేస్ కోసం స్పెషల్ గా ఇండిపెండెంట్ ప్రాసిక్యూటర్ని కూడా నియమించేందుకు సిద్ధమని వెల్లడించింది. దీనిపైన ఇరు వర్గాలక మధ్య 30 వ తారీఖున ఏకాభిప్రాయం రాకపోవడంతో జస్టిస్ గవాయి తో కూడిన ధర్మాసనం కేసును సోమవారానికి వాయిదా వేసింది.అయితే సుప్రీంకోర్టులో మరోమారు ఓటుకు నోటు అంశంతో పాటు సీఎం రేవంత్ సుప్రీంకోర్టుపై చేసిన వ్యాఖ్యలు చర్చకు వచ్చాయి.. కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టుల పైన పూర్తి వివరణ ఇవ్వాలని కూడా సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులలో సోషల్ మీడియా పోస్టులపై వివరణ ఇవ్వాలని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పైన సుప్రీంకోర్టు పై విధంగా స్పందించింది. కవిత బెయిల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన సోషల్ మీడియా పోస్టులను సీరియస్ గా తీసుకున్న సుప్రీం ధర్మాసనం వివరణ ఇవ్వాలని రేవంత్ రెడ్డిని ఆదేశించింది. ఆయనకు రెండు వారాల గడువు ఇచ్చింది. ఇక సోషల్ మీడియా వేదికగా కవితకు బెయిల్ వచ్చిందా ఇచ్చారా అంటూ కాంగ్రెస్ నర్మగర్భమైన వ్యాఖ్యలతో పోస్టులు పెట్టింది కమలంతో స్నేహం కవితక్కకు మోక్షం అంటూ పేర్కొంది. బిజెపితో స్నేహం చేయడం వల్లే లోపాయికారి ఒప్పందంలో భాగంగా కవితకు బెయిల్ ఇప్పించినట్టుగా కాంగ్రెస్ పోస్ట్ పెట్టింది. ఇక బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేయడమే తరువాయి అంటూ పోస్టులలో పేర్కొంది.

# మున్నేరు వాగు వరదతో వేల కోట్ల నష్టం జరిగింది

ఖమ్మం (ప్రశ్న న్యూస్) ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగు వరదల వల్ల వేల కోట్ల రూపాయల నష్టం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎప్పుడో 85 ఏళ్ల క్రితం 35 అడుగుల మేర నీటిమట్టం నమోదు కాగా మళ్లీ ఇప్పుడు ఆ స్థాయికి వచ్చిందన్నారు. మున్నేరు వాగులోనూ, ఇతర చోట్ల వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం కోసం హెలికాప్టర్‌ను తెప్పించే ప్రయత్నం చేశామని, కానీ వాతావరణం అనుకూలించలేదని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న వారందరినీ రక్షిస్తామన్నారు. బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు తక్షణ సాయం కింద రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చెప్పారు. వరదలను ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో బాధితులకు అండగా ఉండాల్సింది పోయి రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో మున్నేరు వాగు ఇలా ప్రమాదకరస్థాయిలో ప్రవహించలేదన్నారు. చేతనైతే సూచనలు చేయాలి తప్ప రెచ్చగొట్టడం సరికాదన్నారు. నీవినీ ఎరుగని స్థాయిలో మున్నేరువాగు ప్రవహిస్తోందని మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎక్కడా లేని విధంగా అతి తక్కువ సమయంలో పాత ఖమ్మంలో 47 సెంటీమీటర్ల వర్షం కురిసిందని గుర్తు చేశారు. రెండంతస్తుల భవంతులు కూడా నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ నుంచి నేవీ హెలికాప్టర్ తెప్పించే ప్రయత్నం చేసినప్పటికీ వాతావరణం అనుకూలించలేదన్నారు. వరదల వల్ల పాలేరులో ఇద్దరు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇళ్లు, రోడ్లు ధ్వంసమయ్యాయన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో ఊహించని నష్టం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నష్టం అంచనాలను రూపొందించాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని... ప్రజలకు అండగా ఉంటామన్నారు.

# హైదరాబాద్ విజయవాడ మధ్య రాకపోకలు పునరుద్ధరణ

వాహనాలను పోలీసులు దగ్గరుండి ఒక్కొక్కటిగా పంపిస్తున్నారు. గడిచిన 30 గంటలుగా ఈ వరద ప్రవాహం కారణంగా.. రోడ్డు పొడవునా ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఆదివారం మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. ఇలా భారీగా నిలిచి ఉన్న వాహనాలను తాజాగా అనుమతిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గరికపాడు వద్ద కొత్త వంతెన మీదుగా కూడా రాకపోకలు సాగుతున్నాయి.

### సొంత గ్రామానికి ఎమ్మెల్యే

మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ సోమవారం తన సొంతూరు ఐతవరం చేరుకున్నారు. ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వాహనంలో ఎక్కి వరదను దాటుతూ ఎమ్మెల్యే ఐతవరానికి చేరారు. మూడు రోజులుగా మైలవరంలోని వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు. ఐతవరం దగ్గర హైవేపై ప్రతిసారి వరద ప్రవాహం ఉంటుండడంతో అక్కడ బ్రిడ్జి నిర్మాణం గురించి హైవే అథారిటీతో జరిగే సమావేశంలో మాట్లాడతానని చెప్పారు.

# ఉత్తరాది రాష్ట్రాలతో తెగిన కనెక్టివిటీ

దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇప్పటికే పలు మార్గాల్లో రైళ్ల రాకపోకలను రద్దు చేశారు. కొన్నింటిని దారి మళ్లించారు. ఉత్తరం- దక్షిణాది రాష్ట్రాలను కలిపే ప్రధాన మార్గం విజయవాడ, ఖమ్మం. భారీ వర్షాలు, వరదల వల్ల ఈ రెండు రూట్లూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వద్ద రైలు పట్టాలు ధ్వంసం అయ్యాయి. ఓవర్ హెడ్ లైన్ మొత్తం దెబ్బతిన్నది. పట్టాల కింద భూమి కొట్టుకుపోయింది. పట్టాలు పలుచోట్ల గాల్లో వేలాడే పరిస్థితి నెలకొంది.ఇదే తీవ్రత ఇటు విజయవాడ మార్గంలోనూ నెలకొంది. రాయనపాడు రైల్వే స్టేషన్ నీట మునిగింది. అనేక ప్రాంతాల్లో పట్టాలపై వరద నీరు ప్రవహిస్తోంది ఇప్పటికీ. మట్టి ఎంత మేర కోసుకుపోయిందనే విషయం సైతం అంతుచిక్కట్లేదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే అధికారులు పలు రైళ్లను రద్దు చేశారు.

కొన్నింటిని దారి మళ్లించారు. దానాపూర్- ఎస్ఎంవీటీ బెంగళూరు రైలును ఖాజీపేట్, సికింద్రాబాద్, సూలేహళ్లి, గుంతకల్, ధర్మవరం మీదుగా మళ్లించారు. అహ్మదాబాద్- చెన్నై సెంట్రల్ రైలు సూరత్, జల్గావ్, మన్మాడ్, ధౌండ్, వాడి, గుంతకల్, రేణిగుంట మీదుగా, యశ్వంత్‌పూర్- తుగ్లకాబాద్ రైలును ధర్మవరం, గుంతకల్, వాడి, దౌండ్, మన్మాడ్, ఇటార్సీ మీదుగా, పటేల్ నగర్- రాయపురం రైలును ఖాజీపేట్, సికింద్రాబాద్, సూలేహళ్లి, గుంతకల్, రేణిగుంట మీదుగా మళ్లించారు.

మరో 18 రైళ్లను రద్దు చేసినట్లు తాజాగా వెల్లడించారు. దీని ప్రకారం 17233 సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్, 17234 సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్, 12783 విశాఖపట్నం- సికింద్రాబాద్, 22203 విశాఖపట్నం- సికింద్రాబాద్, 12774 సికింద్రాబాద్- షాలిమార్, 12772 షాలిమార్- సికింద్రాబాద్ రైళ్లు రద్దయ్యాయి. 22204 సికింద్రాబాద్- విశాఖపట్నం, 12864 ఎస్ఎంవీటీ బెంగళూరు- హౌరా, 17487 కడప- విశాఖపట్నం, 17409 ఆదిలాబాద్- నాందెడ్, 17410 నాందెడ్- ఆదిలాబాద్, 12805 విశాఖపట్నం- సికింద్రాబాద్, 18463 భువనేశ్వర్- కేఎస్ఆర్ బెంగళూరు ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉండట్లేదు. 22701 విశాఖపట్నం- గుంటూరు, 20707 సికింద్రాబాద్- విశాఖపట్నం, 20708 విశాఖపట్నం- సికింద్రాబాద్, 20833 విశాఖపట్నం- సికింద్రాబాద్, 20834 సికింద్రాబాద్- విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

## గాంధీ ఆసుపత్రిలో ఆమరణ దీక్షలపై

# ప్రభుత్వం స్పందించాలి

- కులగణనతో బాటు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలి
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ డిమాండ్

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై గాంధీ ఆసుపత్రిలో కొనసాగుతున్న బీసీ నాయకులు బత్తుల సిద్దేశ్వర్ , జక్కని సంజయ్ ల ఆమరణ దీక్షకు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ మరియు ముఖ్య కార్యవర్గం తమ సంఘీభావాన్ని తెలియజేసింది.. హాస్పిటల్ కు చేరుకున్న దాసు సురేశ్ దీక్ష చేస్తున్న నాయకుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వాకబు చేసారు.. ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలించాల్సిందిగా సిబ్బందికి విజ్ఞప్తి చేసారు .. తదనంతరం దాసు సురేశ్ మీడియాతో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై బీసీ నాయకులు చేస్తున్న పోరాటం న్యాయమైనదన్నారు..ప్రభుత్వం సత్వరమే సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేసారు .. కులగణనపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున్న చర్చ కొనసాగుతున్నదని ప్రజలంతా ఇందుకు మద్దతు తెలుపుతున్నారని దాసు సురేశ్ వివరించారు..కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టం వాటిల్లినా కులగణన విషయంలో వెనక్కు తగ్గేది లేదని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్పష్టపరచడం , దేశంలోని అట్టడుగు వర్గాలకు కొండంత అండగా మారిందని దాసు సురేశ్ తెలిపారు. కులగణన అంశంపై రాహుల్ గాంధీ 6 నెలల క్రితం చేపట్టిన ఆన్లైన్ సర్వేలో కేవలం 59% ప్రజల మద్దతు లభించగా నేడు 74% గా ఇండియాటుడే నిర్వహించిన సి ఓటర్ సర్వేలో స్పష్టం అయ్యిందని దాసు సురేశ్ తెలిపారు.ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలైన లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షులు చిరాగ్ పాశ్వాన్ ,జేడీయూ అధ్యక్షులు నితీష్ కుమార్ సైతం పార్లమెంటరీ కమిటీ సమావేశంలో కులగణన కై పట్టుపట్టడాన్ని చూస్తే మారుతున్న రాజకీయ పరిణామాలు, ప్రజల ఆకాంక్షలు స్పష్టంగా విదితం అవుతున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే జనగణనలో అట్టడుగు వర్గాలు (ఃఅ, ాఅ, ాు) వారికి కులగణన నిర్వహించడం ద్వారానే శాస్త్రీయత,సాంకేతికతతో కూడిన సమాచారం లభ్యం అవుతుందనీ తద్వారా ఈ సమాచారాన్ని కోర్టులు సైతం తప్పక ఆమోదించవలసి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయకుండా దేశ వ్యాప్తంగా కులగణన ను వెంటనే నిర్వహించి తమకు జరగబోయే రాజకీయ నష్ట నివారణను నిలువరించాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ పార్టీ సైతం కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో వెల్లడించిన విధంగా వెంటనే తెలంగాణ రాష్ట్రంలో కులగణన నిర్వహించి అందుకు అనుకూలంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ లను 42% తగ్గకుండా నోటిఫికేషన్ జరిచేయాలన్నారు. గాంధీ హాస్పటల్ లో బీసీ నాయకుల ఆమరణ నిరహారణ దీక్షను ప్రభుత్వం సానుకూలమైన హామీ ఇచ్చి ఆమరణ దీక్షను వెంటనే విరమింపజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బండారి పద్మ, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తిప్పని నాగమణి, బీసీ రాజ్యాధికార సమితి యువజన ప్రధాన కార్యదర్శి వరిపల్లి అనిల్ కుమార్, కార్యదర్శి జనుకుంట్ల సాయి కుమార్, తెలుగురాష్ట్రాల కో ఆర్డినేటర్ పుట్టు వెంకటరమణ, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూరి రాజు, ప్రధాన కార్యదర్శి కె. వి.గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అతిథి అధ్యాపకుల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కోరుట్ల :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్లలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. ముత్యం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు-1,హిస్టరీ-1, కెమిస్ట్రీ-1, ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసం 55 శాతం మార్కులు ఉండాలని ,ఎస్సీ ,ఎస్టీలకు 50 శాతం మార్క్ ఉండాలన్నారు. నెట్, సెట్, పీహెచ్ డి, కలిగిన అభ్యర్థులకు ,టీచింగ్ లో అనుభవం ఉన్న వారికి వెయిటేజ్ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలలో, ఈనెల 03 నుండి 06 తేది వరకు కార్యాలయ సమయం ఉదయము 10 .00 గం. నుండి సాయంత్రం 4.30 వరకు బయోడెటా, ఒక సెట్ సర్టిఫికెట్ల జిరాక్స్ పత్రాలు సమర్పించి 09 తేదిన మధ్యాహ్నం 12.00 గం. లకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా నేరుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరు కావాలని తెలిపారు. అర్హతలు కల్గి,టీచింగ్ లో అనుభవంగల వారికి ,ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల వైస్ ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ 9885588419 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

# పరవాడలో గ్రీన్ ఆంధ్ర- క్లీన్ ఆంధ్ర

- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పరవాడ గ్రామంలో క్లీన్ ఆంధ్ర - గ్రీన్ ఆంధ్ర అను కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పాల్గొని పరవాడ జూనియర్ కళాశాల ఆవరణలో స్వదేశీ జాతి మొక్కలు నాటడం జరిగింది. తరువాత పరవాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, పంచకర్ల మణికంఠ, వియ్యపు చిన్న, సర్పంచులు కన్నూరు వెంకటరమణ, మోటూరు సన్యాసినాయుడు, కల్పన రాజశేఖర్ కూటమి నాయుకులు పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, పెద్దిశెట్టి సత్య రావు, కుంద్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెంలో చోరీ



**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెంలో2వ వార్డులో గాయత్రి గుడి సమీపంలో ఓ ఇంట్లో దొంగలు పడి పదికాసుల బంగారం 30 తులాల వెండి 30 వేలు నగదు దోచుకుపోయారు. దీనికి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాయత్రి గుడి సమీపంలో నివాసం ఉంటున్న గోపి విజయలక్ష్మి ఆదివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి తన కుమారుడి ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం గమనించారు. దీంతో వెంటనే ఇంట్లోకి వెళ్లి చూసేసరికి బీరువా తాళాలు తెరిచి చూసేసరికి ఇంట్లోని బంగారం వెండి నగదు అపహరించినట్టు గుర్తించారు. వెంటనే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# నీలాంటి నాయకుడు ప్రజలకు అవసరం

**- తమ్ముడికి అన్న చిరంజీవ జన్మదిన శుభాకాంక్షలు - మైలురాళ్లు దాటాలని కోరుకుంటున్నట్లు బాబు విషెస్**



ప్రజలకు ఈరోజుల్లో పవన్‌కల్యాణ్ లాంటి నాయకుడు కావాలని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రత్యేక ఫొటోను షేర్ చేశారు. మా పవర్ స్టార్‌కు శుభాకాంక్షలు.. బాబాయ్ పుట్టినరోజున అబ్బాయ్ విషెస్..'కల్యాణ్ బాబు.. ప్రతీ సంవత్సరం నీకు పుట్టినరోజు వస్తుంటుంది. కానీ, ఈ పుట్టినరోజు మరీ ప్రత్యేకం. ఆంధ్ర ప్రజానీకానికి కావలసిన సమయంలో కావాల్సిన నాయకుడు వాళ్ల జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి వాళ్ల ఇంటి పెద్ద బిడ్డగా వచ్చాడు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన ఒక నాయకుడిగా నిన్ను వాళ్ల జీవితాల్లోకి ఆహ్వానించారు. గుండెల్లో స్థానం ఇచ్చారు. అది సుస్థిరం. ఈ రోజుల్లో నీలాంటి నాయకుడు కావాలి, రావాలి. అద్భుతాలు జరగాలి. అది నువ్వు మాత్రమే చేయగలవు, చేస్తావనే నమ్మకం నాతో పాటు ఆంధ్ర ప్రజలందరికీ ఉంది.

పుట్టిన రోజు శుభాకాంక్షలు. దీర్ఘాయుష్మాన్ భవ!' అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పవన్‌కల్యాణ్‌కు విషెస్ తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా మరెన్నో మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నా. చలనచిత్ర సీమలో



తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని, భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

**- సినీ రాజకీయ ప్రముఖుల అభినందనలు - డిప్యూటీ సిఎం అంటూ అల్లు అర్జున్ విషెస్**



నటుడు, ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే పవర్‌స్టార్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు. 'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వన్ అండ్ ఓన్లీ పవర్‌స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరెన్నో విజయాలు అందుకోవాలని.. ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నా. వినయం, అంకితభావంతో మీరు భారీ విజయాన్ని అందుకున్నారు. ఇలాగే ప్రజల కోసం సేవ చేయాలని కోరుకుంటున్నానని నిర్మాత బన్నీ వాస్ అన్నారు. ఈ పుట్టినరోజు నాకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే జెండా పట్టిన జనసైనికులకు, నమ్మి నడిచిన నాయకులకు, నువ్వు వస్తే మార్పు తెస్తావ్ అని ఎదురుచూసే నాలాంటి ఎంతోమందికి మర్చిపోలేని బహుమానం ఇచ్చిన ఏడాది కాబట్టి. ఉన్నత విలువలున్న వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా చేసుకుంటున్న మొదటి పుట్టినరోజు కాబట్టి మరీ ప్రత్యేకం. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లు జనసేనాని అంటూ అన్న నాగబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్.. ఎంతోమందిలో స్ఫూర్తి నింపిన నాయకుడు.. ఎన్నో లక్షల మంది ఆశాకిరణం.. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు హ్యాపీ బర్త్‌డే కోట్లాది మంది ప్రేమ, ఆశీస్సులు మీకు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు మెహర్ రమేశ్ ప్రకటించారు. ఇతడే మన కల్యాణ్ నుండి ఈయనే మన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరకూ ఎదిగిన మీ చరిత్ర అనితర సాధ్యం ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మీ తీరు ఆచరణీయం. అన్నయ్యకు తమ్ముడిగా మొదలై లక్షలాది తమ్ముళ్ళకి అన్నయ్యగా మారిన మీరు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇంకా అత్యున్నత శిఖరాలను అధిరోహించాలి. కథానాయకుడిగా గెలిచి ప్రజల నాయకుడిగా నిలిచిన మీ జీవితం స్ఫూర్తి దాయకం. హ్యాపీ బర్త్‌డే పవన్‌కల్యాణ్ అని ఎస్‌కెఎన్ అన్నారు.

## నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ

**- అసహనం వ్యక్తంచేసిన కంగనా రనౌత్**



కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరికొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్‌ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటంటే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు. అనూహ్యమైన హింసను, అశ్లీలతను ప్రదర్శించవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే నిజజీవిత సంఘటనలను కూడా వక్రీకరించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్‌షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్‌బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.

## శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం




టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మళ్లీ చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించింది శ్రీను వైట్ల టీం. విశ్వం టీజర్‌ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్ట్రిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తు?న్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్‌లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

## కిచ్చా సుదీప్‌తో హనుమాన్ మేకర్స్ చిత్రం

హనుమాన్'తో భారీ విజయం అందుకొంది ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ. తాజాగా ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కిచ్చా సుదీప్ హీరోగా ఈ సినిమా తెరకెక్కనుంది.ద

ఈ మేరకు సోమవారం సుదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా విశేషాలను వెల్లడించారు. 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారీ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రానికి 'బిల్లారంగా భాషా -ఫస్ట్ బ్లడ్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈమేరకు కాన్సెప్ట్ వీడియో షేర్ చేశారు నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.



# మళ్లీ కనుమరుగైన ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

- మూడు నెలల ముచ్చటగా ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు
- గ్రేటర్ హైదరాబాదులో అడ్డగోలుగా హెూటల్లు, కర్రీ పాయింట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- గల్లీకి 10 పుట్ట గొడుగుల్లా వెలిసిన కర్రీ పాయింట్లు
- గాలికొదిలేస్తున్న నాణ్యతా ప్రమాణాలు
- నాసిరకం నూనెలు, ఆహార పదార్థాలతో వంటకాలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హెూటల్లు, కర్రీ పాయింట్ లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ లో ఇష్టానుసారంగా హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కర్రీ పాయింట్లు అనుమతులకు విరుద్ధంగా వెలుస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం వాటిపై చర్యలు తీసుకోవడం మానేశారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల కింద దాడులు చేసిన అధికారులు అప్పుడే అలసిపోయారా అంటూ నగరవాసులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. నాణ్యతలేని వంటనూనెలతో, మిగిలిపోయిన చికెన్, మటన్, కూరగాయలను, వేడి చేసి అలానే కస్టమర్లకు ఇస్తున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నామమాత్రము తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు వారికి కాసుల వర్షం కురుస్తుండడంతో మీడియాకు సమాచారం ఇవ్వడం లేదని గ్రేటర్ హైదరాబాదులో అనుమతులకు విరుద్ధంగా, అసలు అనుమతులే లేని చాలా హెూటలు, ఫాస్ట్ ఫుడ్లు, కర్రీ పాయింట్లు ఉన్నాయని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న హెూటల్ పై చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### మూడు వారాల ముచ్చటగా దాడులు..

ప్రజలు అనారోగ్య పాలవుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఏ హెూటల్ లో ఎలాంటి భయంకరమైన ఆహారం ఉంటుందో తెలియక సామాన్యులు భయపడుతూ, హెూటలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో తిన్నప్పుడల్లా, బొద్దింకలు, పురుగులు, ఉంటే ఉప్పు ఎక్కువ లేకుంటే కారం ఎక్కువ ఆహార పదార్థాలు ప్రత్యక్షమవుతున్న, ఆ హెూటల్ పై చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులకు ప్రజల సేఫ్టీ అవసరం లేదా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టించుకుంటున్నారు ఫిర్యాదు చేసినప్పుడే ఫుడ్ సేఫ్టీ అధికారులు హడావుడి చేసి దాని తర్వాత పత్తా లేకుండా పోతున్నారని ఏమి చర్యలు తీసుకున్నారో కూడా చెప్పడం లేదని ల్యాబ్ టెస్ట్ చేసిన తర్వాత రిపోర్టు మీడియాకు ఇవ్వకుండా లోలోపల భారీ స్థాయిలో సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇష్టానుసారంగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లను హెూటలను నిర్వహిస్తున్నారని అలాంటి హెూటల్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకుంటేరని ప్రశ్నిస్తున్నారు.

### ట్రేడ్ లైసెన్ ఉండదు, ఫుడ్ లైసెన్స్ అసలే ఉండదు..

మున్సిపల్ అధికారులచే ఎలాంటి అనుమతి పత్రాలను తీసుకోకుండా హెూటలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కర్రీ పాయింట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతి లేని హెూటల్ పై , ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్న పట్టిపోలేకుండా పోయింది.

మార్కెట్లో తక్కువ రేటుకు కూరగాయలను తీసుకొచ్చి పాడైపోయిన వంటకాలను చేసి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని, అధికారులు తనిఖీలు చేయకుండా వారికి కావలసిన మామూలుగా తీసుకొని చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారని అలాంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు హెూటల్ పై ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై కర్రీ పాయింట్ల పై దాడులు నిర్వహించి అనుమతి లేని వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రెవిన్యూలో అవినీతి రాజాలు

- కోట్లు కొల్లగొట్టి ఓ అవినీతి అధికారులు - అవినీతి అధికారుల కనుసన్నుల్లో కోట్లు కురిపించిన ఫ్రీ హెూల్డ్ భూములు
- చేతులు మారిన అసైన్డ్ భూములు పేదలకు మొండి చెయ్యి - రెవెన్యూ అధికారులకు కాసులు కురిపించిన ఫ్రీ హెూల్డ్ పథకం
- రాబందుల్లా దోచుకున్నా నేతలు ఆన్ లైన్లో రికార్డులు మార్చి పేర్ల నమోదు చేసి
- అసైన్మెంట్ భూముల్లో రెవెన్యూ అధికారులకు కాసుల పంటలు - రెవెన్యూ శాఖలో ఓ అధికారి అవినీతి లీలలు
- భూములు ఒక్కరివి.కాగితాలు మరొక్కరికి అసైన్మెంట్ భూములన్నీ నేతలకు అప్పగించిన రెవెన్యూ అధికారులు






**నెల్లూరు బ్యూరో( ప్రశ్న న్యూస్ )** ఓజిలి రెవెన్యూ శాఖలో ఆ అత్యున్నత అధికారులు ఒక అవినీతి అనకొండలు. పుష్కలంగా గత ప్రభుత్వ పెద్దల అండదండలతో హద్దుపద్దు లేకుండా చెలరేగిపోయి . అసైన్డ్ భూములను భూస్వాములకు అప్పనంగా పంచిపెట్టారు. కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆ అవినీతి అధికారుల లక్షల రూపాయలు దిగి మింగి అప్పనంగా వైకాపా నేతలకు పంచి పెట్టారు.క్రమబద్ధీకరణ నిర్ణయం ఆయనకు ముందే తెలుసు. ఆ విధాన నిర్ణయంలో ఆయన కూడా భాగస్వామి కావడంతో వ్యూహాలకు పదను పెట్టారు. అసలు సిసలు ఇన్సైడర్ ట్రేడింగ్‌కు తెరలేపారు. ఓజిలి మండలం లోని చుట్టుపక్కల గ్రామాల్లో భారీగా డి-పట్టా భూములు ఒక లిస్టును రెడీ చేపించి అనుకూలమైన వైసిపి నాయకులకు అప్పజెప్పి లక్షల రూపాయలు పోగేసుకున్నారు.ఆయన వైసిపి నేతలకు పంచిపెట్టిన భూముల విలువ వందల కోట్ల రూపాయల పైమాటే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.ఓజిలి రెవెన్యూ శాఖలో అవినీతి అధికారి అవినీతి తార స్థాయికి చేరింది.అధికారమే అండగా వైకాపా నేతలు చెలరేగిపోయారు. ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేశారు. అవినీతి అధికారుల సహకారంతో ప్రభుత్వ భూములు సర్వే నంబర్లు వేయించి ఆన్లైన్లో వైకాపా నేతల అనుచరుల వారి పేర్లు అప్పనంగా దోచి పెట్టారు .ఓజిలి మండలం లోని వైకాపా నేతలు భూములు స్వాహానే పనిగా పెట్టుకున్నారు. అసైన్డ్ భూమి, చుక్కల భూమి, ఇనామ్ భూమి, పోరంబోకు, వివాదాల్లో ఉన్న పట్టాభూమి.. ఇలా ఎక్కడ అవకాశం దొరికినాసరే జెండా పాతేస్తున్నారు.అసైన్డ్ భూమి, చుక్కల భూమి, ఇనామ్ భూమి, పోరంబోకు, వివాదాల్లో ఉన్న భూమి.ఇలా ఎక్కడ అవకాశం దొరికినాసరే జెండా పాతేస్తున్నారు.అసైన్డ్ భూములపై పేదలకు శాశ్వత హక్కులు (ఫ్రీ హెూల్డ్) కల్పిస్తూ గత జగన్ సర్కారు 2023లో నిర్ణయం తీసుకుంది. 20 ఏళ్లకంటే ముందు అసైన్ చేసిన భూములను నిషేధ జాబితా 22 (ఏ) నుంచి తొలగించి రైతులకు పూర్తి హక్కులు ఇచ్చేలా ఉత్తర్వులు ఇచ్చారు.ఓజిలి మండలం లోని వైసీపీ నేతలు కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను గుటుక్కున మింగేస్తున్నారు.క్షేత్ర స్థాయిలో నాయకులు చక్రం తిప్పడం, రాజధాని స్థాయిలో వారికి ఆశీస్సులు లభించడం షరా మామూలుగా మారింది. ఏ ప్రభుత్వ హయాంలోనూ ఎన్నడూ లేనంత స్థాయిలో భూ దందా జోరుగా సాగిందని మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.గత వైసిపి ప్రభుత్వం జగనన్న భూ సర్వే పేరుతో భూములు రీ సర్వే చేయించి 20 ఏళు నిండిన అసైన్మెంట్ భూములను ఫ్రీ హెూల్డ్‌గా మార్చింది. అదే తడువుగా వైసిపి పెద్దలు రంగంలోకి దిగి అసైన్డ్ భూములను ఫ్రీ హెూల్డ్ అయిన భూములను కొనుగోలు చేసి దర్జాగా క్రయవిక్రయాలు జరిపేశారు. దీంతో ఓజిలి మండలంలోని ఆరి మేను పాడు , వీర్లగునపాడు, సగుటూరు, తిరుమల పూడి, అత్తివరం, కుందాం, పెద్దపరియ, ఓజిలి రాజు పాలెం, రాచపాళెం, కురుగొండ, మానమాల, బట్ల కనుపూరు, కర్ర బల్లవోలు, ముమ్మాయిపాలెం, పోలిపాడు, ఇనుగుంట, వజ్జవారి పాలెం, ఇంకా పలు గ్రామాల్లో ఫ్రీ హెూల్డ్ వైసిపి పెద్దలకు కాసులు వర్షం కురిపించింది. కోట్లాది రూపాయలు విలువలు చేసే భూములను తక్కువ రేట్లకు కొనుగోలు చేసి, దళితులు , గిరిజనులు వద్ద ఉన్న అసైన్డ్ భూములను కారు సౌకుగా కొనుగోలు చేసి లక్షలది రూపాయలు దండుకున్నారు. రెవిన్యూ అధికారులు పై వైసిపి పెద్దలు ఒత్తిళ్లు తీసుకొచ్చి వారికి అనుకూలమైన వారికే వారి కనుసన్నల్లో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఫ్రీ హెూల్డ్ పేరిట గద్దల తన్నుకుపోయారు. వైసీపీ పెద్దలు మాటలు వినని అధికారులను బదిలీలు చేయించి, సెలవు పై వెళ్ళమని బెదిరించి వారి పంతం నెగ్గించుకుని ఇలా మండలంలోని ఈ గ్రామాల్లో ఎక్కువగా ఆరి మేను పాడు , వీర్లగునపాడు, రాజానగరం, బండారు గుంట, రాచపాలెం, మండలానికి దూరంగా ఉన్న గ్రామాల్లో వైసీపీ పెద్దలు తిష్ట వేసి వారికి అనుకూలమైన వ్యక్తులను ఏర్పాటు చేసుకొని బేరసారాలు సాగించి ప్రభుత్వ భూములను అప్పనంగా దిగం మింగినట్లు ఆరోపణలు ఉన్నాయి. పేదలు, అణగారిన వర్గాలకు మేలు' అనే ముసుగులో భూములు భోంచేయడానికి రంగం సిద్ధం చేసి బినామీ పేర్లతో వైకాపా నేతలు అప్పనంగా దోచేసారని విమర్శలు ఉన్నాయి. పేదల పొట్ట కొట్టిన వైసీపీ నేతలు భూ భాగోతాలను వెలికి తీసి దళిత, గిరిజన, భూమిలేని నిరు పేదలకు న్యాయం జరిగేలా చొరవ తీసుకోవాలని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనైనా పేదలకు న్యాయం జరిగేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.-లంచాల కోసం ప్రత్యేక వ్యక్తులు నియామకం..?మారుతున్న కాలానుగుణంగా అందరూ మారాలనే సామాతెను రెవెన్యూ కార్యాలయంలోని కొంతమంది అధికారులు వంట పట్టించుకున్నారు. ఏసీబీ అధికారులకు దొరక్కుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. బాధితుల నుండి నేరుగా తీసుకుంటే ఏసీబీలకు పట్టుబడుతున్నామని ప్రైవేటు వ్యక్తిని నియమించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని పలువురు రెవెన్యూ అధికారులు ప్లాన్ వేశారు. లంచాల స్వీకరణకు ప్రైవేటు వ్యక్తులను అపాయింట్ చేసుకున్నారు. వారి ద్వారా హెూటల్స్ లో ఆ వ్యక్తుల ద్వారా లావాదేవీలు నడుపుతున్నట్లు మండల ప్రజలు అంటున్నారు. ప్రవేట్ వ్యక్తి ఆపరేటర్ల నియమించుకుని వారి ద్వారా ఆన్లైన్ లావాదేవీలు నడిపి లక్షల రూపాయలు పోగేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

### -ఫ్రీ హెూల్డ్ భూములపై విచారణ జరిపించాలి.

ఫ్రీ హెూల్డ్ భూములపై విచారణ జరిపించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేదల కొందాల్సిన ప్రభుత్వ భూములు పెత్తందారులకు భూస్వాములకు కట్టబెట్టిన అవినీతి అధికారులభరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపి భూమిలేని నిరుపేదలకు అందేలా చూడాలని అవినీతి అధికారుల భరతం పట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమీషనర్



**రామగుండం (ప్రశ్న న్యూస్)** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనారం గ్రామ చెరువును సీపీ సందర్శించి మత్స్యకారుడి గల్లంతు ఘటనపై ఆరా తీశారు. హుస్సేన్ మియా వాగు, గుంపుల వద్ద మానేరు వరద ఉధృతిని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి, అత్యవసర వేళల్లో భద్రత చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.

## అమృత హాస్పిటల్‌పై చర్యలు తీసుకోండి

- ఎస్పీ కి ఫిర్యాదు చేసిన మంద వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** డాక్టర్ల నిర్లక్ష్య వైద్యం కారణంగానే తన కుమారుడు మంద రాకేష్ మృతి చెందాడని, దానికి కారణమైన డాక్టర్ ఇరుకు బాబురావుపై చట్ట ప్రకారం హత్య, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మృతుడు మంద రాకేష్ తండ్రి మంద వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీని కోరారు. గత ఏడాది 7 సెప్టెంబర్ 2023 జ్వరంతో కొత్తగూడెంలోని శ్రీఅమృత క్రిటికల్ కేర్ హాస్పటల్ కి వెళ్లామని, ఆస్పత్రిలో పరీక్ష చేసిన వైద్యులు డెంగ్యూ జ్వరంగా నిర్ధారించి వైద్యం చేశారన్నారు.

డాక్టర్ బాబురావు, డాక్టర్ జయ, డాక్టర్ సీతారాం ప్రసాద్ ఆసుపత్రి వైద్యం చేస్తారని, 24 గంటలు సేవలందిస్తామని తనని నమ్మించి డాక్టర్ బాబురావు ఒక్కరు మాత్రమే వైద్యం చేసి తన కుమారుడికి జ్వరం తగ్గిస్తామని, మూడు రోజుల పాటు నిర్లక్ష్యంగా వైద్యం అందించాడని, సరైన వైద్యం అందక రాకేష్ 10 సెప్టెంబర్ 2023 తేదీన మృతి చెందాడని, డాక్టర్ నిర్లక్ష్య వైద్యం కారణంగానే కుమారుడు రాకేష్ చనిపోయాడని దీనిపై కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని ఎస్పీ రోహిత్ రాజ్ కు తెలిపారు. డాక్టర్ నిర్లక్ష్య వైద్యంపై కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దీని మీద కలెక్టర్ ఒక ఎంక్వైరీ కమిటీ వేసి రిపోర్ట్ ఇచ్చారని ఆ నివేదిక ప్రకారం తన కుమారుడి చావుకు కారణమైన డాక్టర్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన ఎస్పీ ని కోరారు. ఆయన వెంట కోట శివ శంకర్, కుసపాటి శ్రీనివాస్,, మంద హనుమంతు మద్దెల చెరువు సూరి తదితరులు ఉన్నారు.

## ఎఫ్టీఎల్ దాటిన హుస్సేన్ సాగర్

- దిగువ ప్రాంతాల్లో హై అలెర్ట్
- జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హుస్సేన్‌సాగర్ సరస్సులో నీటిమట్టం ఫుల్ ట్యాంక్ మట్టం దాటిపోవడంతో భారీగా ఇన్‌ఫ్లోస్ రావడంతో హైదరాబాద్ అప్రమత్తమైంది. నీటి మట్టం 513.41 మీటర్లు దాటిందని, దీంతో మూసీ నదిలోకి అదనపు నీటిని విడుదల చేయాలని అధికారులు సూచించారు.నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో మూసీ నది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హెచ్చరికలు జారీ చేసింది. హుస్సేన్ సాగర్ నుంచి నీటిని విడుదల చేయడం వల్ల మూసీలో ప్రవాహం పెరుగుతుందని, లోతట్టు ప్రాంతాలకు వరదలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు భద్రతా మార్గదర్శకాలను అనుసరించాలని, పరిస్థితి అభివృద్ధి చెందుతున్నప్పుడు అధికారిక నవీకరణలను కొనసాగించాలని కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588